teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 148 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 22 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## ఈనెల 25న తెలంగాణ కేబినెట్ భేటీ

స్థానిక సంస్థల రిజర్వేషన్లే ప్రధాన అజెండా

ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

02



## కార్మికులకు సరికొత్త భరోసా

నేటి నుంచి అమల్లోకి నాలుగు కొత్త లేబర్ కోడ్స్

ప్రతినెలా 7వ తేదీలోపే వేతనాల చెల్లింపు తప్పనిసరి

40 ఏళ్లు పైబడిన కార్మికులకు ఉచిత వార్షిక ఆరోగ్య పరీక్షలు

ఓవర్ టైంకి డబుల్ పేమెంట్ మరియు ఏడాదికే గ్రాట్యుటీ



న్యూ ఢిల్లీ, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): శుక్రవారం నుంచి కొత్త లేబర్ కోడ్స్ అమల్లోకి వచ్చాయి. కార్మికులకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. వీటిలో కోడ్ ఆన్ వేజెస్(2019), ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్(2020), కోడ్ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ(2020), ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్(2020) వంటివి

మిగతా 2 లో



02

## చంద్రుడి మట్టిని భూమికి తీసుకురానున్న చంద్రయాన్-4

చంద్రయాన్-4 ప్రయోగం ముహూర్తం ఖరారు

అంతరిక్షంలో ఇండియన్ స్పేస్ స్టేషన్ తొలి యూనిట్ 2028లో

ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఏడు ప్రయోగాలు




# ఊడలమర్రిలా ఐబొమ్మ

## నెట్‌వర్క్ బిగుస్తున్నా ఆగని పైరసీ సామ్రాజ్యం

ఎస్బీఐ పోర్టల్‌లో పేట్రేగిపోతున్న పైరసీ లింకులు

పోలీసులకు అంతుచిక్కని షాక్

పార్ట్‌నర్స్‌పై నోరు మెదపని కింగ్ పిన్

SBI Life INSURANCE With Us, You're Sure







మొన్నటిదాకా ఐబొమ్మ ఒక్కటే. దాంతోపాటు బప్పమ్ టీవీని కూడా అతడి చేతులతోనే మూతేయించారు పోలీసులు. కానీ, ఇప్పుడదే ఐబొమ్మ ఊడలమర్రిలా అన్ని కార్నర్స్‌ని కెలికేస్తూ, విశృంఖలంగా వ్యాపిస్తోంది. కొత్తకొత్త యాప్‌లు, సైట్లను కేరాఫ్‌లుగా మార్చుకుని పేట్రేగిపోతోంది. ఒక వెబ్‌సైట్ లింక్‌ను ఇంకో సైట్లో పేస్ట్ చేస్తే లేటెస్ట్ మూవీలు చూడొచ్చు. ఇది పైరసీగాళ్ల లేటెస్ట్ టెక్నాలజీ. గతంలో ఐబొమ్మ, బప్పం సైట్లలో ఉన్న క్వాలిటీలను మరో వెబ్‌సైట్లలో చూపించేస్తున్నారు పైరసీ క్రిమినల్స్. అదెలాగో చూద్దాం.

తెలంగాణ బ్యూరో, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఐబొమ్మ వెబ్‌సైట్లు బ్లాక్ అయిన కొద్దిరోజులకే ఐబొమ్మ వన్ పేరుతో ఇంకో కొత్త వెబ్‌సైట్ పుట్టుకొచ్చింది. కానీ, ఇందులో నేరుగా కంటెంట్ పెట్టకుండా, లేయర్ల రూపంలో థర్డ్ పార్టీ వెబ్‌సైట్ ద్వారా చూపిస్తున్నారు పైరసీగాళ్లు. ఐబొమ్మ వన్ అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లగానే మొదట్లో లకు సంబంధించిన రివ్యూలు కనిపిస్తాయి. అక్కడ

మిగతా 2 లో




## పారిశ్రామిక భూముల పేరిట రూ. 5 లక్షల కోట్ల స్కామ్

సీఎం రేవంత్‌పై కేటీఆర్ సంచలన ఆరోపణ

పారిశ్రామికవేత్తలకు కేటీఆర్ సీరియస్ వార్నింగ్

.. వివరాలు 2లో




## తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణం

నిఖత్ జరీన్‌కు డీజీపీ అభినందన

ప్రపంచ బాక్సింగ్ కప్‌లో నిఖత్ జరీన్‌కు స్వర్ణం

మహిళల 51 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ కైవసం

గ్రేటర్ నోయిడా వేదికగా ప్రత్యర్థిపై ఆధిపత్యం

.. వివరాలు 2లో




## అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు

- లక్షల ఫీజు ఎగవేసినట్లు గుర్తింపు
- వ్యాపార విస్తీర్ణాన్ని తక్కువగా చూపి ఏళ్లుగా ఫీజు ఎగవేత
- రూ. 11.52 లక్షలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ. 49 వేలే చెల్లింపు
- పూర్తి ఫీజు చెల్లించాలని ఇరు స్టూడియోలకు నోటీసులు జారీ

02

## ఆర్టీసీ సిబ్బందికి రక్షణ కరువు




విధి నిర్వహణలో భయం భయం! ప్రయాణికుల నుంచే ముప్పు

మహిళలతో వాగ్వాదాలు, సీట్ల కోసం మగవారి దూషణలు

వాహనదారుల దాష్టీకంతో సిబ్బందికి తీవ్ర గాయాలు

మాకూ టోల్ ఫ్రీ నంబర్, ప్రత్యేక కోర్టులు కావాలి

ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

02



## రేవంత్‌రెడ్డి పాలనలో పెరిగిన ఎస్సీ ఎస్టీ దాడులు

- ఎమ్మెల్యే హరీష్ బాబుకు పాలన చేతకావడం లేదు
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీలో భారి చేరికలు
- డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఆసిఫాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎస్సీ ఎస్టీలపై దాడులు,హత్యలు పెరిగాయని, హోం శాఖ మంత్రి పదవి తన వద్దే

మిగతా 5 లో

## హైదరాబాద్ రేషన్ కార్డుదారులకు శుభవార్త

డిసెంబర్ నుంచి ఉచిత మల్టీపర్పస్ క్లాత్ బ్యాగులు

- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం
- పర్యావరణ హితంగా బియ్యం సరఫరా
- బ్యాగులపై ఆరు గ్యారంటీలు, సీఎం ఫొటో ముద్రణ
- 8.28 లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ

05






## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- 32 మంది అధికారులకు స్థానచలనం
- స్థానిక ఎన్నికల వేళ పోలీస్ శాఖ ప్రక్షాళన
- ఏడీజీ నుంచి ఎస్పీల వరకు కీలక మార్పులు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెల్లడించిన జాబితా

## వాషింగ్ పౌడర్ నిర్మా రాజకీయాలు మనకెందుకు

- పెద్దల కోసమే అలైన్‌మెంట్ మార్పులు
- బాధితులతో కలిసి గడ్కరీని కలుస్తాం
- హైడ్రా తీరుపై కవిత ఆగ్రహం



02



## ప్రతి ఇంటికీ ఇందిరమ్మ చీర

సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైతే రూ. 10 లక్షల గ్రాంట్

సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు పూర్తి కావాలి

మంచుకొండ ఎత్తిపోతలకు వేసవిలోపు చెరువులన్నీ నిండాలి

రాష్ట్ర మంత్రి తుమ్మల ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి శుక్రవారం రఘునాథపాలెం మండల వి.వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసంధానంగా

మిగతా 2 లో

# ఊడలమర్రిలా ఐబొమ్మ

మొదటి పేజీ తరువాయి

క్లిక్ చేస్తే దాని కింద మనం అడిగిన మూవీ URL వస్తుంది. ఆ URLను కాపీచేసి, SBI టర్మ్ lapse లాంటి థర్డ్ పార్టీ సైట్‌లోకి వెళితే అక్కడ pasవ URL అని బాక్స్ కనిపిస్తుంది. అందులో URL పేస్ట్ చేస్తే యథేచ్ఛగా ఆ మొత్తం అక్కడ డిస్‌ప్లే అవుతోంది. ఒక ఇన్సూరెన్స్ కంపెనీ పోర్టల్‌లో పైరసీ లు ఎలా వస్తున్నాయంటూ అవాక్కవడం పోలీసుల వంతైంది. SBI టెక్నికల్ టీమ్‌ను పిలిచి వివరాలు సేకరిస్తోంది సైబర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్. ఇది ఎస్‌బీఐ నిర్వహిస్తున్న సైటేనా? లేక మాల్‌వేర్ ద్వారా దూరి మరొకరు దూరిపోయారా? అని ఆరా తీస్తున్నారు. పోర్టల్ నుంచి లింక్‌ను తొలగించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. అటు, ఐబొమ్మ సిస్టర్ వెబ్‌సైట్లు మూతబడినా, ఆ పేరును మిగతా పైరసీ వెబ్‌సైట్లు విచ్చలవిడిగా వాడుకుంటున్నాయి. ఐబొమ్మ ప్లస్ వెబ్‌సైట్‌ను క్లిక్ చేస్తే.. అది Movie rulz అనే పైరసీ వెబ్‌సైట్‌కి రీడైరెక్ట్ అవుతోంది. ఆ విధంగా ఐబొమ్మ వ్యూయర్స్‌ని తమవైపు లాగేసుకుంటూ పండగ చేసుకుంటున్నాయి మిగతా పైరసీ సైట్లు. సో.. ఐబొమ్మ కథ ముగిసింది అనుకుంటే మూవీరూల్స్ మురా కొత్తగా చాలెంజ్ విసురుతోంది. మూవీ రూల్స్ నిందితులను ఆల్రెడీ అరెస్టు చేశామని పోలీసులు చెబుతున్నా.. దాని ఉనికి కంటిన్యూ ఔతూనే ఉంది. ఒక వెబ్‌సైట్‌ని బ్లాక్ చేస్తే మరో వెబ్‌సైట్‌లోకి మారుతూ పైరసీ మూవీలను అప్లోడ్ చేస్తున్నారు. గత ఫ్రైడే నవంబర్ 14న రిలీజైన లు కూడా మూవీరూల్స్‌లో దర్శనమిస్తున్నాయంటే వాళ్లెంత అప్‌డేటెడ్‌గా ఉన్నారో తెలుస్తోంది. అటు, ఐబొమ్మ రవిపై ఉచ్చు బిగుసుకుంటోంది. ల పైరసీతో ఇండస్ట్రీని ఒక ఆట ఆడుకున్న రవిని, ఇప్పుడు పోలీసులు రివర్స్‌లో ఆడుకుంటున్నారు. ఐదు రోజుల కస్టడీలో భాగంగా రెండో రోజు ఐబొమ్మ రవిని అదుపులోకి తీసుకుని విచారించారు సైబర్ క్రైమ్ పోలీసులు. ఐబొమ్మ రవి ఒక్కడే పైరసీ వ్యవహారాన్ని నడిపాడా? అతడి వెనక ఇంకా ఎవరైనా ఉన్నారా? టెక్నికల్ సపోర్ట్ ఎక్కడినుంచి తీసుకున్నాడు? లాంటి వివరాల్ని లోతుగా ఆరా తీస్తున్నారు. కానీ, పోలీసులు ఎంత ప్రశ్నించినా, తన పార్ట్‌నర్స్ వివరాలపై నోరు మెదపడం లేదట. గతంలో నమోదైన పైరసీ కేసులతో పాటు ఐబొమ్మ రవిపై మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి. హిట్, తండెల్, సింగిల్, కిష్కింధపురి ల పైరసీపై నిర్మాతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాటి ఆధారంగా కేసులు నమోదయ్యాయి. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ వ్యవహారంలో కూడా రవిపై కేసు నమోదైంది. ప్రస్తుతం ఒక్క కేసులోనే రవి అరెస్ట్ చూపించిన పోలీసులు, ప్రొసీజర్ ప్రకారం మిగతా కేసుల్లో కూడా అరెస్ట్ చూపించాల్సి ఉంది. ఐబొమ్మ రవి వెనుక పెద్ద నెట్‌వర్కే ఉందని తేలడంతో సైబర్ క్రైమ్ పోలీసుల చేతికి మరింత పని పెరిగింది. పైరసీ లింకులు, క్రిప్టో ట్రాన్సాక్షన్లపై ఫోకస్ పెట్టారు. నిన్నటిదాకా సినీ పరిశ్రమను వణికించిన ఐబొమ్మ వ్యవహారం రాబోయే రోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో అగమ్యగోచరంగా ఉంది.










## పారిశ్రామిక భూముల పేరిట రూ. 5 లక్షల కోట్ల స్కామ్




హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల స్కామ్‌కు తెరలేపాడని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నగరంలో పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ పేరుతో రూ.5 లక్షల కోట్ల కుంభకోణానికి సీఎం తెరలేపాడని ఆరోపించారు. ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణమని అన్నారు. 9,292 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి కన్నేశాడని అన్నారు. కేవలం 30 శాతం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని ఈ పాలసీ ద్వారా కుంభకోణం చేయబోతున్నారని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం కనీసం 100 శాతం నుంచి అత్యధికంగా 200 శాతం ఎస్‌ఆర్‌ఓ రేట్లు చెల్లించాలని నిర్దేశించగా, కాంగ్రెస్ కేవలం 30 శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని కొత్త పాలసీ తెచ్చిందని అన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ మీటింగ్‌లో భారీ స్కామ్‌కు ప్లాన్ చేశారని మండిపడ్డారు. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి రేవంత్ రెడ్డి అన్నదమ్ములు, అనుచరులు కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నారని మీడియాకు వివరించారు. అందుకే ఆగమేఘాల మీద కేవలం ఏడు రోజుల్లో దరఖాస్తులు, మరో ఏడు రోజుల్లో ఆమోదం, 45 రోజుల్లో రెగ్యులరైజేషన్ అంటూ హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

### పారిశ్రామికవేత్తలారా బీ కేర్‌ఫుల్

కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన హైదరాబాద్ పారిశ్రామిక భూముల ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ అనేది కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌కు ఏటీఎంగా మారిందన్నారు. ఆ భూములు కొనుగోలు చేసినా రెగ్యులరైజేషన్ చేసుకున్నా పారిశ్రామికవేత్తలకు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆస్తిని అప్పనంగా కొట్టేస్తామంటే కుదరదని అన్నారు. ఈ విషయంలో బీఆర్‌ఎస్ పార్టీ అవసరమైతే న్యాయపోరాటం చేస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం మళ్లీ వచ్చిన తర్వాత నగరంలోని పారిశ్రామిక భూముల లావాదేవీలపై తప్పకుండా విచారణ ఉంటుందని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కేవలం రేవంత్ రెడ్డి అవినీతి కోసం ఈ పాలసీలో భాగస్వాములై భవిష్యత్తులో ఇబ్బందులు పడవద్దని పారిశ్రామికవేత్తలకు కేటీఆర్ సూచించారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు రూపొందించిన టీఎస్ ఐ-పాస్ విధానాన్ని పారిశ్రామిక భూములు అమ్మేందుకు కాంగ్రెస్ వాడుతోందని కేటీఆర్ ఆరోపించారు.

## అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు




హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జీహెచ్‌ఎంసీ అధికారులు షాక్ ఇచ్చారు. వ్యాపార విస్తీర్ణాన్ని తక్కువగా చూపించి సంవత్సరాలుగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు భారీగా ఎగవేతకు పాల్పడుతున్నట్లు బల్దియా అధికారులు గుర్తించారు. తాజా డేటా ప్రకారం రూ. 11.52 లక్షలు ఫీజు చెల్లించవలసిన అన్నపూర్ణ స్టూడియో కేవలం రూ. 49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు తేలింది. అలాగే విధంగా రూ. 1.92 లక్షలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం రూ. 1,900 మాత్రమే చెల్లిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై జీహెచ్‌ఎంసీ ప్రత్యేక దర్యాప్తు నిర్వహించి, ఇరు స్టూడియోలకు పూర్తి స్థాయి ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తక్షణమే చెల్లించాలని నోటీసులు జారీ చేసింది. మరి ఈ నోటీసులపై రెండు ప్రముఖ స్టూడియోలు ఎంత మేరకు వివరణ ఇస్తాయో తెలియాల్సి ఉండగా బల్దియా తదుపరి చర్య ఏమిటోనని ఆసక్తి నెలకొంది.

## చంద్రుడి మట్టిని భూమికి తీసుకురానున్న చంద్రయాన్-4



తెలంగాణ బ్యూరో, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కీలక అప్‌డేట్ ఇచ్చింది. చందమామ మీది మట్టిని తీసుకొచ్చేందుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. అందుకోసం చంద్రయాన్ 4 ప్రయోగానికి సిద్ధమైంది. 2028లో చంద్రయాన్-4ను అంతరిక్షంలోకి పంపేందుకు అంతా రెడీ అవుతుందని ఇస్రో చైర్మన్ నారాయణన్ ప్రకటించారు. ఈ మిషన్‌లో భాగంగా చంద్రుని మీది నుంచి మట్టి నమూనాలను భూమికి తీసుకురానున్నారు. ఇప్పటివరకు అమెరికా, రష్యా, చైనా మాత్రమే ఇలాంటి మిషన్‌లను విజయవంతంగా పూర్తిచేశాయి. ఈ జాబితాలో భారత్ కూడా చేరబోతోంది. చంద్రయాన్-4ను లునార్ సాంపిల్ రిటర్న్ మిషన్‌గా రూపొందిస్తున్నారు. చంద్రుడి ఉపరితలం నుంచి నమూనాలను సేకరించి భూమికి తీసుకురావడం అత్యంత క్లిష్టమైన పని. దీనికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మిషన్‌ను ఇస్రో చరిత్రలో అత్యంత సవాల్‌గా నిలవనుంది. అంతే కాకుండా ఇస్రో అంతరిక్షంలో ఇండియన్ స్పేస్ స్టేషన్ నిర్మించ తలపెట్టింది. మొత్తం ఐదు మాడ్యూళ్లలో తొలి యూనిట్‌ను 2028లో భూమి కక్ష్యలో ప్రవేశపెట్టనున్నట్లు నారాయణన్ తెలిపారు. 2035 నాటికి మొత్తం స్టేషన్ సిద్ధమవుతుందని అంచనా వేస్తున్నారు. దీని ద్వారా అమెరికా, చైనా తర్వాత స్వంత స్పేస్ స్టేషన్ ఉన్న మూడో దేశంగా భారత్ నిలవనుంది. మనుషులను అంతరిక్షానికి పంపే తొలి భారత మిషన్ అయిన గగన్ యాన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కూడా నారాయణన్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా 2025లో ప్రయోగం చేయాలనుకున్న ఈ ప్రాజెక్ట్‌ను ఇప్పుడు 2027కు మార్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఏడు ప్రయోగాలు ప్లాన్ చేశారు. అందులో ప్రైవేట్ ఇండస్ట్రీ తయారు చేసిన తొలి PSLV రాకెట్ సహా వాణిజ్య ఉపగ్రహాలు, మరికొన్ని PSLV, GSLV ప్రయోగాలు కూడా ఉంటాయి.

## తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణం



హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో జరిగిన ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో తెలంగాణ స్పెషల్ పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బాక్సర్ నిఖత్ జరీన్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల డీజీపీ శివధర్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల 51 కేజీల ఫైనల్ పోటీలో ఆమె తన ప్రత్యర్థిపై 5-0 తేడాతో ఘన విజయం సాధించడం ఆమె సామర్థ్యానికి, అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. గోల్డ్ మెడల్ సాధించి, తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచిన నిఖత్ జరీన్‌ను అభినందిస్తున్నానని అన్నారు. క్రీడల్లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన నిఖత్ విజయం ఇతర క్రీడాకారులకు ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ ఫ్యామిలీ తరపున నిఖత్ జరీన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీజీపీ శివధర్‌రెడ్డి ఆకాంక్షించారు.

## ఈనెల 25న తెలంగాణ కేబినెట్ భేటీ




హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 25న సెక్రటేరియట్‌లో ఉదయం 11 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం అందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్‌పై డెడికేషన్ కమిషన్ ఇచ్చిన నివేదికను కేబినెట్‌లో పెట్టి ఆమోదించనున్నారు. అదేవిధంగా స్థానిక ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై చర్చించనున్నారు. అదేవిధంగా డిసెంబర్ 1 నుంచి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు వారోత్సవాల నిర్వహణపై చర్చించనున్నారు. అదేవిధంగా పత్తి కొనుగోలు, రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యాలు, గిగ్ వర్కర్స్ బిల్లు, సౌదీ బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం వంటి అంశాలు మంత్రివర్గ సమావేశంలో చర్చకు రానున్నట్లు తెలుస్తోంది.

## ఆర్టీసీ సిబ్బందికి రక్షణ కరువు




హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసిలో పని చేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు తమ విధి నిర్వహణలో అనేక ఇబ్బందులు పడుతున్నారని.. డ్యూటీ చేయాలంటే భయభ్రాంతులకు గురవుతూ అభద్రతా భావానికి లోనవుతున్నారని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) వాపోయింది. బస్సులో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణీకులతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. కొన్ని సందర్భాలలో తీవ్రమైన వాగ్వివాదాలు జరిగి మహిళలు డ్రైవర్ కండక్టర్లపై చేయి చేసుకోవడం కూడా జరిగాయని ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. బస్సులో టికెట్ తీసుకుని ప్రయాణిస్తున్న మగ ప్రయాణికులు తమకు సీట్ లేదన్న కారణంగా డ్రైవర్లు, కండక్టర్లను దూషించటం నిత్యం జరుగుతోందని ఆయన వాపోయారు. మరికొందరు ప్రయాణీకులు స్టేజి లేకపోయినా తాము ఆపమన్న చోట బస్సులు ఆపలేదని డ్రైవర్లు, కండక్టర్లపై దాడికి దిగుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. రోడ్డు మీద వెళుతున్న వాహనదారులు కూడా తమకు సైడ్ ఇవ్వలేదన్న కారణంగా బస్సును ఆపి సిబ్బంది మీద దాడి చేసి విచక్షణా రహితంగా హింసిస్తున్నారని.. ఇలాంటి సందర్భంలోనే కొందరు సిబ్బంది గాయాల ప్రభావం వల్ల మెడికల్ అన్ ఫిట్ కూడా అయ్యారని తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు ఓవైపు చెకింగ్ అధికారులతో వచ్చే ఇబ్బందులతో భయం భయంగా ఉద్యోగం చేస్తున్న క్రమంలో పులి మీద పుట్ర లాగా ఈ ప్రయాణికుల దెబ్బలతో మరింత అభద్రతా భావానికి లోనవుతున్నామని అన్నారు. ఆర్టీసి యాజమాన్యం... కార్మికులకు విధి నిర్వహణలో ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించటాన్ని స్వాగతించారు. సైబర్ క్రైమ్స్ జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లాగా ఆర్టీసి సిబ్బందిపై దాడులు జరిగినప్పుడు ఆ క్రైమ్ ను తెలియజేయటానికి ఒక టోల్ ఫ్రీ నెంబర్ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసి సిబ్బందిపై జరిగిన దాడులను విచారించటానికి ఒక ఎస్.ఓ.టి ని ఏర్పాటు చేయాలని, ఈ కేసులను తక్షణమే విచారించి దోషులను శిక్షంచడానికి పత్యేక న్యాయ వ్యవస్థలను ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## కార్మికులకు సరికొత్త భరోసా



మొదటి పేజీ తరువాయి

శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చాయి. కాగా గతంలో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం వీటిని తీసుకు వచ్చింది.

### కొత్త లేబర్ కోడ్స్ వల్ల కలిగే ప్రయోజనాలివే

- ప్రతినెలా 7వ తేదిలోపే వేతనాలు
- పురుషులతో సమానంగా మహిళలకు వేతనాలు, రాత్రి షిఫ్టులు చేసే అవకాశం
- ప్రమాదకర రంగాల్లో పనిచేసే వారికి 100% ఆరోగ్య భద్రత
- 40 ఏళ్ళు పై బడిన కార్మికులకు ప్రతి సంవత్సరం ఫ్రీ హెల్త్ చెకప్
- గిగ్, ఫ్లాట్ ఫామ్ వర్కర్లకు గుర్తింపు. వీరికి కూడా PF, ESIC, ఇన్సూరెన్స్ వర్తింపు
- ఓవర్ టైం పనిచేసే కార్మికులకు డబుల్ పేమెంట్
- ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు ఏడాది తర్వాత గ్రాట్యుటీ

# విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు, సమస్యలు, మెనూ అమలు, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ జిల్లా కోఆర్డినేటర్లు, వసతి గృహాలు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, అన్ని రెసిడెన్షియల్, వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, హెచ్ ఎంలు, ఎస్ఓలు, హెచ్‌డబ్ల్యుఓలు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. డైట్, కాస్మొటెక్ చార్జీలు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇంతకు ముందు ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించామని, అది అమలు జరగడం లేదని అంటూ ఇకనుండి అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. బాలికల వసతి హృహాల్లో తప్పక సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం ఇవ్వాలని ఆదేశించారు. వారంలో మూడు రోజులు తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీలు తగ్గిపోయాయని, క్రమం తప్పక తనికీలు చేయాలన్నారు. ఏదేని ఇబ్బందులతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. రెసిడెన్షియల్, వసతి గృహాలు తనిఖీలు చేసి గుర్తించిన సమస్యలపై నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. చలికాలంలో వేడినీరు ఇవ్వాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, భద్రత అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల నిర్వహణలో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, ఎలాంటి నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారి ఇందిర, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, వసతి గృహాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ప్రిన్సిపాళ్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బదిలీ

### వనపర్తి నూతన ఎస్పీగా డి సునీత


### అనతి కాలంలోనే బదిలీ.. బదిలీపై జిల్లా ప్రజల విస్మయం



మహబూబునగర్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బదిలీ అయ్యారు. అనతి కాలంలోనే వనపర్తి జిల్లా ఎస్పీగా గత సంవత్సరం జూలై 15న పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన బదిలీ పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వనపర్తి జిల్లా నుంచి హైదరాబాద్ తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో టీజీ నాబ్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తెలంగాణ డిజిపి కార్యాలయం నుంచి డి సునీత జిల్లా ఎస్పీ గా బదిలీపై వచ్చారు. వనపర్తి జిల్లా ఎస్పీ గారు రెండు సంవత్సరాల కాలం కూడా పూర్తికాకముందే రావుల గిరిధర్ ఎస్పీ బదిలీ కావడం బాధాకరం జిల్లాలో విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ తోటి సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా డ్యూటీ మైండ్ గా పెట్టని పేరు తెచ్చుకున్నారు. జిల్లాలో ముఖ్యంగా శాంతి భద్రతలతో పాటు మహిళల వేధింపులను రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న సైబర్ నేరాలు, దొంగతనాలు దోపిడీలు, హత్యలు అత్యాచారాల పైన ఆయన కఠినంగా వ్యవహరిస్తూ ఈ జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూ రాష్ట్రంలోనే వనపర్తి జిల్లా శాంతిభద్రతలకు పెట్టను పేరుగా తెచ్చారు. ఒకపక్క విధి నిర్వహణలో నిరంతరం ప్రజల కోసం శాంతి భద్రతల కోసం పనిచేస్తూ మరోపక్క యువత మాదకద్రవ్యాల వైపు మొగ్గు చూపకుండా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఆయన నడుము బిగించారు. గంజాయి గుట్కా పాన్ మసాలా, తో పాటు ట్రాఫిక్ సమస్యతో పాటు త్రిబుల్ రైడింగ్ మద్యమం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులపైన కఠినంగా వ్యవహరిస్తూ ఉన్నది ఉన్నట్లు లేనిది లేనట్లు మాట్లాడే తత్వం కలిగిన ఎస్పీగా ఆయన జిల్లాలో పేరు తెచ్చుకున్నారు. కొంతమంది నిజాయితీగా పనిచేస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయడం బాధాకరమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఒక క్షణం కూడా ఆయన విరామంగా లేకుండా తాను నిద్రపోకుండా తన సిబ్బందిని కూడా నిద్రపోకుండా వివిధ నిర్వహణలో అంకితభవంతో పనిచేయాలని ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్ సెట్ కాన్ఫరెన్స్, లో సిబ్బందిని అలర్ట్ చేస్తూ జిల్లాలో ఎక్కడ కూడా ఏ అధికారి కూడా అవినీతి అక్రమాలకు దూరంగా ఉన్నారు. జిల్లా ఎస్పీ బదిలీ జరిగిన నేపథ్యంలో జిల్లా పోలీసులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఆయన చేసిన సేవలను కృషిని ఒకసారి ప్రజలకు గుర్తు చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# మహా రుద్ర యాగ కార్యక్రమాన్ని విజయవంతానికి కృతజ్ఞతలు

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలోని కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నవంబర్ 17వ తారీకు (సోమవారం) నాడు నిర్వహించిన మహా రుద్ర యాగ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకముందు కుంకుమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తువులను పంపిణీ చేశారు. అధికారులు, కార్యనిర్వాహ సభ్యులకు, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది




పరకాల, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మరియు దామెర మండలాలకు చెందిన 67 మంది లబ్ధిదారులకు 67 లక్షల7వేల 72 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు మరియు 21 మంది లబ్ధిదారులకు 6 లక్షల44 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మరియు 5 గురికి 2లక్షల 50వేల రూపాయల ఎస్సీ కార్పొరేషన్ రుణాలను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, నిరుపేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని, గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూ గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూ బోనస్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# మండలంలో ఘనంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ



### 11వ వార్షికోత్సవ వేడుకలు

### బొల్లు దేవేందర్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు

తాడ్వాయి, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): శుక్రవారం తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి , తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11 వ , వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కడలె ఆధారంగా తీరమే ఆవాసంగా, బ్రతుకు పోరు సాగిస్తున్న గంగ పుత్రులందరికి ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్య కారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనిచ్చిన సంఘం తెలంగాణ ముదిరాజ్ మహాసభ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతీ ముదిరాజ్ గుండెకు తాకింది అనటంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. గత 68 సంవత్సరాల భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి కొన్నయినా సాధించాల్సింది ఎంతో ఉంది.

అందు కోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండాను ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు రంగరబోయిన జగన్, మండల నాయకులు సాదు చక్రపాణి, బొల్లు నాగేంద్ర కుమార్, పిట్టల సారయ్య, కల్లేబోయిన రాజన్న, నూనె రాజు, తుమ్మల మల్లేష్, కుక్కల చందు, ద్యాగల కిరణ్, చందర్, సాదు సాంబయ్య , గూళ్ల రాజయ్య, చిల్ల దేవిడ్, కల్లే బోయిన హరీష్ , ఏల్లబోయిన రాకేష్, గిరబోయిన రవి, కుక్కల గణేష్, యాట ప్రవీణ్ కుమార్, కళ్ళేబోయిన అరుణ్ , కళ్ళేబోయిన వరుణ్, దేగల శివమణి, సాదు శివమణి , కల్లెబోయిన సందీప్ మ్, కోరబోయిన అజయ్, పిట్టల ప్రశాంత్, మట్టి పెల్లి నరేష్, పోలు దాసరి రంజిత్, యూత్ అధ్యక్షులు దేగల రాహుల్, ఎల్లబోయిన అభిషేక్, గుర్రాల రక్షిత్, ఎద్దు రంజిత్, ఇండ్ల నరేష్, కల్లేబోయిన తిరుపతయ్య, కల్లేబోయిన పోశాలు, భయ్యా కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు సక్రమంగా సరఫరా చేయడం లేదు

### చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): కేజీబీవీ హాస్టల్‌కు కూరగాయలు సక్రమంగా సరఫరా చేయడం లేదని తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం మహాముత్తారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్శన సందర్భంగా విద్యాలయంలోని వసతి సదుపాయాలు, విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, మెనూ నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, హాజరు రిజిస్టర్, వంటశాల పరిశుభ్రత వంటి అంశాలను ఆయన పరిశీలించారు. ఆహార మెనూ అమలు చేయకపోవడం లేదని ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం, పోషణ దృష్ట్యా ప్రతి రోజూ మెనూ ప్రకారం నాణ్యతమైన భోజనం అందించాలని తెలిపారు. ప్రిన్సిపాల్ పర్యవేక్షణ చేస్తూ ఇన్‌చార్జ్‌లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాలయంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూరగాయలు సక్రమంగా సరఫరా చేయడం లేదని విద్యాశాఖ అధికారి విచారణ నిర్వహించి నివేదిక అందచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ ఆర్ఐ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం

భూపాలపల్లి, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ.11 వ ఆవిర్భావ దినోత్సవం, కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేసిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరిక సదయ్య గారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాధ్యక్షులు వేముల రాజమౌళి. జిల్లా యువజన సంగం అధ్యక్షులు మారబోయిన ధనుంజయ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ తీగల సంతోష్. మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్లు చాడ కిష్టస్వామి, పుట్ట మొగిలి, సాంబన్న, ఘనపురం మండల అధ్యక్షులు బోయిని సాంబన్న. భూపాలపల్లి టౌన్ ముదిరాజ్ పెద్దలు, వెంకటేశ్వర్లు, సమ్మన్న. రమేష్, శ్రీనివాస్, యాదగిరి, అలాగే మత్స్య శాఖ మహిళా సోదరీమణులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గోరికొత్తపల్లిలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన నరెడ్ల కుమార్



కొత్తపల్లి గోరి, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గోరికొత్తపల్లిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నరెడ్ల, కుమారస్వామి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నరెడ్ల, కుమారస్వామి మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ గ్రూప్ “డి” నుంచి బీసీ గ్రూప్ “ఏ” కి మార్చాలనిమనతరం ముగిసింది వచ్చే తరానికైనా వారది కడదామని ఇప్పుడు ఆలస్యానికి చోటు లేదు.మన తరాలు ఎదుర్కొన్న బాధలు, అన్యాయం, అవకాశాల కొరత.ఇవన్నీ ఇక్కడితో పూర్తి కావాలి.వచ్చే తరానికి మనమే వారధి కడదాం. ఇప్పటిదాకా ఎవరైనా ఇస్తారేమో అని ఎదురు చూశాం. ఆ చూసే రోజులు పోయాయి. ఎదురుకాలం మనమే రాద్దాం. దారిని మనమే వేద్దాం. ముదిరాజుల ఐక్యతే మన బలం.మన హక్కులు, మన గౌరవం, మన వర్గీకరణ. ఇవి మనకు వరంగా లేవు, హక్కులుగా రావాలి.పార్టీలు మారినా మన లక్ష్యం మారకూడదు నాయకులు మారినా మన పోరాటం ఆగదు.ఇక్కడి నుంచి ప్రతి అడుగు స్పష్టంగా ఉండాలి. ముదిరాజ్ ల బీసీ ఏ వర్గీకరణ కోసం, మన యువతకి అవకాశాల కోసం, మన జాతి భవిష్యత్తు కోసం, ఎవరూ నిలువలేని బలంతో ముందుకు సాగుదాం. మన తరం ముగిసింది. ఇప్పుడు మార్పు మన చేతుల్లో ఉంది. వచ్చే తరానికి వెలుగు చూపే దారి మనమే కడదాం. మనమే నడిపిద్దాం.అని నరెడ్ల. కుమార్ ముదిరాజ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ గోరికొత్తపల్లి మండల అధ్యక్షులు బమ్మ. తిరుపతి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నిమ్మల. రాజు, జిల్లా నాయకులు నిమ్మల. శంకర్, మండల కార్యదర్శి పుట్ట. రాంబాబు, మత్స్య శాఖ ప్రధాన కార్యదర్శి కట్ల. కోటి, డైరెక్టర్ దొంతుల. గోపాల్,పెద్దలు నిమ్మల. వెంకట్రాములు, పల్లెబోయిన నవీన్ వనం.ఆశాలు, పుట్ట.రవి, సాదు. అశోక్,కట్ల. తిరుపతి, యువజననాయకులు పుట్ట. రమేష్, దొంతుల. నరేష్, కట్ల. నాగరాజ్ పాల్గొన్నారు.

# రైతులు, మహిళలు, మైనారిటీలకు గుడ్ న్యూస్

**సంక్షేమ పథకాలకు రూ. 480 కోట్లు విడుదల**

**స్థానిక ఎన్నికల వేళ సర్కార్ కీలక నిర్ణయం**

**పథకాల అమలుతో ఓటర్లకు చేరువయ్యేలా ప్రణాళికలు**




హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో వచ్చే నెలలో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో వివిధ పథకాలకు ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. సన్నధాన్యం రైతులకు బోనస్, మహాలక్ష్మి ఎల్పీజీ పథకం, మైనారిటీ సంక్షేమ శాఖలకు కలిపి మొత్తం రూ.480 కోట్ల నిధులను విడుదల చేసింది. ఇందులో సన్నవడ్ల బోనస్‌కు రూ.200 కోట్లు, మహిళలకు రూ.500 సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లు అందించే మహాలక్ష్మి పథకానికి రూ.60 కోట్లు విడుదల చేయగా మైనారిటీ విద్య, ఉపాధి, ఆర్థిక సాయం పథకాలకు రూ.220 కోట్లు కేటాయించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లి ఓట్లు పొందేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.

# వాషింగ్ పౌడర్ నిర్మా “రాజకీయాలు మనకెందుకు”

రంగారెడ్డి, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ట్రిపుల్ ఆర్ భూ సేకరణలో అక్రమాలు జరిగాయని, అందుకే ట్రిపుల్ ఆర్ రీ సర్వే చేయాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లాలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. వాషింగ్ పౌడర్ నిర్మా రాజకీయాలు మనకెందుకు అని, కబ్జాలు చేసినోళ్లే ఫిరాయింపులకు పాల్పడుతున్నారని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో చెరువులు ఎమ్మెల్యేలే కబ్జా పెడితే హైడ్రా నిద్రపోతుందా? అని ప్రశ్నించారు. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా? అని నిలదీశారు. కబ్జాల వివరాలన్నీ హైడ్రాకు ఇస్తాం ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూస్తాం అని కీలక వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లాలో కబ్జాల గురించి మేము మాట్లాడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో వెళ్లేందుకు చర్చలు చేస్తున్నారంట అని ఆరోపించారు. కబ్జాలు చేసే వాళ్లు కాంగ్రెస్‌లో చేరితే వాషింగ్ పౌడర్ నిర్మా అన్నట్లుగా క్లీన్ అయిపోతున్నారా? అని కవిత ఆరోపించారు. ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్లను సీఎం, మంత్రులు, బీఆర్ఎస్ నేతల కోసం మార్చుతున్నారని ఆరోపించారు. సామాన్య రైతులకు అన్యాయం చేస్తున్నారు. వారందరితో నితిన్ గడ్కరీని కలుస్తా అని చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు జాగృతి పని చేస్తుందని తెలిపారు. అన్ని వర్గాలకు మేలు జరిగేలా పోరాటం చేసి సామాజిక తెలంగాణ సాధిస్తాం అని వెల్లడించారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు అంటున్న కాంగ్రెస్ కచ్చితంగా బీసీ వ్యతిరేక ప్రభుత్వమేనని అన్నారు. జాగృతి జనం బాట స్టార్టింగ్ పాయింట్ మాత్రమే మా పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. మా పర్యటనలో భాగంగా రంగారెడ్డి పదో జిల్లా హైదరాబాద్‌కు కంఠహారం మాదిరిగా ఉండే జిల్లా అని చెప్పారు. పేరుకేమో తలసరి ఆదాయం అత్యధికంగా ఉన్న జిల్లా, కానీ ఇక్కడి ప్రజలకు మాత్రం సరైె ఫలాలు అందలేదని, అసలైన రంగారెడ్డి వాసికి ఏమాత్రం ప్రయోజనం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ రేషన్ కార్డుదారులకు శుభవార్త



హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని రేషన్‌కార్డు లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యంతో పాటుగా మల్టీపర్పస్ క్లాత్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపింది. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ నిర్ణయం ద్వారా పౌరసరఫరాల శాఖ ఇకపై పర్యావరణహితంగా ఉండే మందమైన క్లాత్ సంచుల్లోనే సన్న బియ్యం సరఫరా చేయనుంది. ఈ బ్యాగుల మీద ప్రభుత్వ ఆరు గ్యారంటీల లోగోతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలను కూడా ముద్రించారు. వాస్తవానికి ఈ సంచుల పంపిణీ అక్టోబర్‌లోనే ప్రారంభం కావాల్సి ఉన్నా.. జూబ్లీహిల్స్ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరగడం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తోంది. ఒక సర్వే ప్రకారం.. రాష్ట్రంలో ఒక వ్యక్తి రోజుకు సగటున 10 నుంచి 12 ప్లాస్టిక్ కవర్లను తీసుకెళ్తున్నట్లు వెల్లడైంది. వినియోగించిన తర్వాత వీటిని చెత్తకుప్పల్లో పడేయడం పర్యావరణానికి పెను ప్రమాదంగా మారుతోంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా కాటన్, పేపర్ వంటి వాటి వినియోగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ మల్టీపర్పస్ బ్యాగులను రేషన్ సరుకులతో పాటు కూరగాయలు, ఇతర సామగ్రి తెచ్చుకునేందుకు కూడా వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన తర్వాత హైదరాబాద్ నగరంలో రేషన్ కార్డుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రస్తుతం నగరంలో మొత్తం కార్డుల సంఖ్య 8,28,150 కు చేరుకుంది. కొత్త కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కావడంతో, రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ లబ్ధిదారులందరికీ డిసెంబర్ నుంచి ఉచిత మల్టీపర్పస్ సంచులు అందనున్నాయి.

# ప్రతి ఇంటికీ ఇందిరమ్మ చీర

మొదటి పేజీ తరువాయి



చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తిపోతల పథకంలో ఉన్న పెద్ద మోటర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చేలోపు చెరువులో నీళ్ళు ఉండేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ పాలెం మండలంలోని కొన్ని చెరువులకు నీరు నింపేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామంలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు. మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు. ప్రజలందరూ చర్చించుకుని ఏకగ్రీవంగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లను ఎన్నుకుంటే పది లక్షల రూపాయల గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలం ప్రజల ఆశను నెరవేరుస్తూ 24 చెరువులు నింపడం ద్వారా 2200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధానంగా చేపట్టిన 33/ 11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వివి పాలెం గ్రామంలో ప్రజలకు రావాల్సిన ఇండ్ల పట్టాలపై తహసీల్దార్ ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ట్రాన్స్కో ఎస్ఇ మహేందర్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో పెరిగిన ఎస్సీ ఎస్టీ దాడులు

మొదటి పేజీ తరువాయి



ఉన్నా అదుపు చేయలేకపోతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఈరోజు దహెగాం పర్యటనలో భాగంగా ఆయన గిరవెల్లి గ్రామంలో ఇటీవల కులాంతర వివాహం కారణంగా తలండి శ్రావణి అనే 9 నెలల గర్భవతి హత్యకు గురైన ఘటనలో,కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబానికి వెంటనే న్యాయం జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి,నిందితులకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,వివాహిత మరణించి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం,బాధిత కుటుంబానికి రావలసిన పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.కలెక్టర్ 4 లక్షల ప్రొసిడింగ్ ఇచ్చి 15 రోజులు గడిచినా ఇప్పటివరకు కుటుంబానికి ఏ సాయం అందలేదని మండిపడ్డారు.


ఆదివాసి వర్గానికి చెందిన సీతక్క పంచాయతీ రాజ్ ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా ఉండి కనీసం కుటుంబాన్ని పరామర్శించలేదని,సాయం అందివ్వడంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఎస్సీ ఎస్టీలపై దాడులు జరుగుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. బాధిత కుటుంబానికి వెంటనే మూడు రోజుల్లో, 4 లక్షల నష్టపరిహారం అందించి,5 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని,ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి,మృతిచెందిన అమ్మాయి తమ్ముడిని ప్రభుత్వమే చదివించాలని,కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్పి,రాష్ట్ర డిజిపికి లేఖ రాసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి నుండి గ్రామ స్థాయి అధికారుల నిర్లక్ష్య వైఖరితో,లంచాలు తీసుకుంటూ ప్రజలకు రావాల్సిన సొమ్మును దోచుకొని భంగళాలు కట్టి,కార్లలో తిరుగుతున్నారని తెలిపారు.

సూర్యాపేట జిల్లాలో రాజేష్ అనే దళిత యువకుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి,తమ పేరు మీద వచ్చిన సిఎమ్ఆర్ఎఫ్ ఫండ్ నిధులు ఇతరులు తీసుకున్నారని,ఆ డబ్బు ఇప్పించాలని అడిగితే అతన్ని థర్డ్ డిగ్రీ ప్రయోగించి చంపారన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో ప్రేమ వివాహం చేసుకున్నందుకు రాజశేఖర్ అనే యువకుడు హత్యకు గురయ్యాడని,పోలీసులకు రక్షణ కల్పించమని వేడుకున్నా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక బిజెపి ఎమ్మెల్యే హరీష్ బాబు ఎందుకు బాధితుల పక్షాన పోరాడి పరిహారం ఇప్పించడంలేదని నిలదీశారు,రైతులు,వృద్దులు,మహిళలు,యువకులు ఎవరికీ సమస్యలు ఉన్నా వారికి ఎమ్మెల్యే అందుబాటులో ఉండి కనీసం భరోసా ఇవ్వడంలేదని,ఇలాంటి చేతకాని ఎమ్మెల్యేను గ్రామాల్లో తిరగకుండా ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రైతుల వడ్లు ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.తరుగు తీయడం సరైంది కాదన్నారు,అకాల వర్షాలు,విపరీతమైన చలి వల్ల తేమ ఉంటుందని తేమ కారణంగా రైతులను ఆగం చేయకూడదన్నారు. రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలన్నారు,అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటకు 10 వేల పరిహారం వెంటనే చెల్లించాలన్నారు. రైతు భరోసా కూడా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

దహెగాం పర్యటనలో భాగంగా, లగ్గాం, ఛౌక, కల్వాడ, కమ్మరపల్లి గ్రామాల్లో పర్యటించారు. కల్వాడ గ్రామానికి చెందిన లంభాడ తండాలో ప్రజలు,యువకులు కలిసి వారి భూములకు పట్టాలు ఇప్పించాలని,గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మధుకర్ అనే వ్యక్తి అక్రమంగా భూములు ఆక్రమించి యువకులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు,మండల తహశీల్దార్ కూడా కబ్జాదారునికే మద్దతు తెలుపుతున్నారని తెలపడంతో, జిల్లా కలెక్టర్ తన మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఛౌక,కల్వాడ గ్రామాల నుండి అధిక సంఖ్యలో యువత,మహిళలను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కల్వాడలో ఫెర్టిలైజర్ షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, సలీం,దహెగాం మండల నాయకులు మల్లేష్,సుధాకర్, వేణు,బాబు,బబ్లూ,ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న హార్ట్ ఫెయిల్యూర్స్..

## ఈ లక్షణాలను గమనిస్తే ముందుగానే అడ్డుకోవచ్చు..



ప్రస్తుతం చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. గుండె జబ్బుల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో చాలా మందికి హార్ట్ ఎటాక్ వస్తుంటుంది. రక్త నాళాల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే రక్త సరఫరాకు ఆటంకం కలిగి అప్పుడు హార్ట్ ఎటాక్ వస్తుంది. అయితే ప్రస్తుతం చాలా మందికి హార్ట్ ఫెయిల్యూర్ అవుతోంది. దీంతో ఉన్న చోటనే కుప్పకూలి పడిపోతున్నారు. వెంటనే ప్రాణాలను విడుస్తున్నారు. హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించే సమయం కూడా ఉండడం లేదు. ఈ క్రమంలోనే హార్ట్ ఫెయిల్యూర్ అనేది ప్రస్తుతం చాలా మందిని ఆందోళనకు గురి చేస్తోంది. రక్త నాళాల ద్వారా రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతే అప్పుడు గుండె కండరాలపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. దీంతో గుండె కండరాలు బలహీనంగా మారుతాయి. ఇది హార్ట్ ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. దీని వల్ల మనిషి ఉన్న చోటనే కుప్పకూలి ఆకస్మికంగా చనిపోతాడు. అయితే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు మన శరీరం మనకు పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది.

**శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు..**

హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు శరీరంలో అనేక మార్పులు వస్తాయి. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపిస్తుంది. తరచూ ఈ సమస్య బారిన పడుతుంటారు. ఈ లక్షణం గనక ఉందంటే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి ప్రాణాంతకంగా మారుతుంది. కనుక ఈ సమస్య ఉన్నవారు వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని అవసరం అయితే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో హార్ట్ ఫెయిల్యూర్ అవకుండా ముందుగానే ప్రాణాలను రక్షించుకోవచ్చు. ఇక హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు తరచూ దగ్గు వస్తుంది. ఊపిరితిత్తుల్లో ద్రవాలు అధికంగా చేరడం వల్ల ఇలా జరుగుతుంది. దగ్గినప్పుడు కొందరికి రక్తం కూడా పడుతుంది. ఇలాంటి లక్షణం ఉన్నా వెంటనే జాగ్రత్త పడాలి. డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది.

**తీవ్రమైన అలసట, నీరసం..**

హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. తరచూ ఈ సమస్యలు వస్తుంటాయి. చిన్న పనిచేసినా అలసి పోతుంటారు. బాగా నీరసంగా అనిపిస్తుంది. గుండె రక్తాన్ని పంప్ చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తుంది. గుండె కండరాలపై ఒత్తిడి కూడా పడుతుంది. అందుకనే నీరసం, అలసట విపరీతంగా ఉంటాయి. అలాగే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు కొందరికి కాలి మడమల్లో వాపులు కనిపిస్తాయి. శరీరంలో ద్రవాలు అధికంగా చేరడం వల్ల ఇలా జరుగుతుంది. కిడ్నీలపై భారం పడి కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోయినా ద్రవాలు ఇలా అధికంగా చేరతాయి. అయితే హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందు కూడా ఇలా జరుగుతుంది. కనుక ఈ విషయంలోనూ నిర్లక్ష్యం చేయకూడదు.

**సడెన్‌గా బరువు పెరగడం..**

హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందు కొందరు అకస్మాత్తుగా ఉన్నట్లుండి సడెన్‌గా బరువు పెరుగుతారు. అలాగే ఎల్లప్పుడూ గుండె దడగా ఉంటుంది. గుండె అసాధారణ రీతితో కొట్టుకుంటుంది. హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందు కొందరికి జీర్ణాశయం, పేగుల్లో ద్రవాలు ఎక్కువగా చేరతాయి. ఈ కారణంగా కొందరికి జీర్ణాశయం కుచించుకుపోతుంది. దీంతో పొట్ట ఎల్లప్పుడూ నిండుగా ఉన్న భావన కలుగుతుంది. కాస్త భోజనం చేసినా చాలు కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. అలాగే ఆకలి కూడా ఉండదు. ఇక హార్ట్ ఫెయిల్యూర్ అయ్యేందుకు ముందు కొందరికి ఆరోగ్యం వేగంగా క్షీణిస్తుంది. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్నవారు కూడా ఉన్నట్లుండి సడెన్‌గా తీవ్రంగా శుష్కించిపోతారు. ఇలా హార్ట్ ఫెయిల్యూర్‌కు ముందు పలు లక్షణాలు కనిపిస్తాయి. వీటిని గుర్తించడం ద్వారా ముందుగానే చికిత్స తీసుకుంటే ప్రాణాంతకం కాకుండా సురక్షితంగా ఉండవచ్చు.



# మీ ఇంట్లో దోమలు ఉన్నాయా..?

## అయితే ఈ మొక్కలను పెంచుకోండి..!

ఎన్ని సీజన్లు మారినా కూడా దోమలు అనేవి ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. వర్షాకాలం సీజన్‌లోనే కాదు, ప్రతి కాలంలోనూ దోమలు మనల్ని కుట్టి ఇబ్బందులు పెడుతూనే ఉంటాయి. ఈ క్రమంలోనే దోమలు అంటే ప్రజలు హడలిపోతుంటారు. ముఖ్యంగా చిన్నారులను దోమలు కుట్టి వారికి ఎక్కడ జ్వరాలు వస్తాయో, వారు ఎలా ఇబ్బంది పడతారో అని పెద్దలు ఆందోళన చెందుతారు. ఈ క్రమంలోనే దోమలను తరిమేందుకు అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే పలు రకాల మొక్కలను ఇంట్లో పెంచుకుంటే అవి దోమలను తరిమే ఔషధ మొక్కలుగా పనిచేస్తాయి. అలాగే గాలిని సైతం శుద్ధి చేస్తాయి. కొన్ని రకాల మొక్కల నుంచి వచ్చే వాసన దోమలకు పడదు. ఈ క్రమంలో అలాంటి మొక్కలను ఇంట్లో పెంచుకోవడం వల్ల చాలా సులభంగా దోమలను తరిమేయవచ్చు.

**ది ఫోర్ ఒ క్లాక్ ఫ్లవర్..**

దోమలను తరిమేయడంలో ది ఫోర్ ఒ క్లాక్ ఫ్లవర్ అనే మొక్క అద్భుతంగా పనిచేస్తుంది. దీన్నే Mirabilis Jalapa అనే శాస్త్రీయ నామంతోనూ పిలుస్తారు. ఈ మొక్క పెరూ దేశానికి చెందినది. మన దేశంలో ప్రస్తుతం అనేక నర్సరీల్లో దీన్ని విక్రయిస్తున్నారు. ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఇది మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో పూలను పూస్తుంది. కనుకనే ఆ మొక్కకు ఆ పేరు వచ్చింది. ఈ మొక్కకు చెందిన పువ్వులు దోమలను తరిమేస్తాయి. అలాగే దోమ లార్వాను కూడా నాశనం చేస్తాయి. ఈ మొక్కను ఇంట్లో ద్వారాలు, కిటికీల వద్ద చాలా సులభంగా పెంచుకోవచ్చు. దీంతో దోమలను తరిమేయవచ్చు. దోమల నుంచి రక్షణ లభిస్తుంది.

**లావెండర్..**

తులసి మొక్కను సాధారణంగా చాలా మంది ఇంటి బయట పెంచుతారు. కానీ దీన్ని ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దీని నుంచి వచ్చే వాసన దోమలకు పడదు. కనుక తులసి మొక్కను ఇంట్లో పెంచుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. తులసి ఆకులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉండి పలు వ్యాధులను నయం చేయడంలో సహాయం చేస్తాయి. తులసి ఆకులకు దోమలను తరిమే శక్తి ఉంటుంది. తులసి ఆకుల రసాన్ని కొద్దిగా తీసుకుని నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని బాటిల్‌లో పోసి ఇంట్లో దోమలు ఉండే ప్రదేశాల్లో స్ప్రే చేయాలి. దీని వల్ల దోమలు పారిపోతాయి. అలాగే ఇంట్లో తులసి మొక్కను కూడా పెంచుకోవచ్చు. ఇక లావెండర్ అనే మొక్కను సైతం ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది కూడా దోమలను తరిమేస్తుంది. లావెండర్ మొక్క పువ్వుల నుంచి అద్భుతమైన వాసన వస్తుంది. ఇది దోమలకు నచ్చదు. కనుక ఈ మొక్కను ఇంట్లో పెట్టుకుంటే మేలు జరుగుతుంది. ఈ మొక్క గాలిని సైతం శుద్ధి చేస్తుంది. స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది. కనుక లావెండర్ మొక్కను ఇంట్లో పెంచుకోవాలి.

**బంతి పూల మొక్కలు..**

బంతి పూల మొక్కలను చాలా మంది తమ ఇంటి ఆవరణలో పెంచుకుంటారు. అయితే ఈ మొక్కలను ఇంట్లోనూ పెంచుకోవచ్చు. ఈ పువ్వుల నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. బంతి పూల మొక్కలు కూడా దోమలను తరిమేస్తాయి. ఈ పువ్వులను కాస్తంత నలిపి చర్మానికి రాసుకుంటే దోమలు కుట్టవు. ఇలా ఈ మొక్క మనకు దోమల నుంచి రక్షణను అందిస్తుంది. అలాగే ఈ మొక్కలు గాలిని సైతం శుద్ధి చేయగలవు. కనుక ఈ మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇక జెరేనియం (Geranium) అనే మొక్కను ఇంట్లో పెంచుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ మొక్క పువ్వుల వాసన నిమ్మకాయల వాసనను పోలి ఉంటుంది. ఈ మొక్క వాసన కూడా దోమలకు నచ్చదు. కనుక ఈ మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇలా ఆయా మొక్కలను ఇంట్లో పెంచుకుంటే దోమలను సులభంగా తరిమేయవచ్చు.

# ఎప్పుడూ అలసటగా అనిపిస్తుందా?

## కారణాలు ఏంటో తెలుసుకోండి.!



ఆధునిక జీవితంలో ఒత్తిడి, మానసిక అలసట ఎక్కువ కావడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి. బిజీ జీవనశైలి, ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగ ఒత్తిళ్లు, సామాజిక అభద్రత ఇవన్నీ మనిషిని ఒత్తిడికి గురిచేస్తాయి. నిరంతర ఒత్తిడి శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చివరికి అలసటకు దారితీస్తుంది. కొంతమందికి తగినంత నిద్రపోయిన తర్వాత అలసట తీరుతుంది. కానీ, మరికొందరూ ఎంత నిద్ర పోయినా ఎప్పుడూ అలసిపోయినట్లుగానే ఉంటారు. ఈ సమస్య అనేక ఇతర కారణాల వల్ల కూడా సంభవించవచ్చు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాలను ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఇనుము లోపం**

మన శరీరం ఇనుము లోపంతో ఉన్నప్పుడు, హిమోగ్లోబిన్ ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది అన్ని శరీర కణాలకు ఆక్సిజన్ సరఫరా సరిగా లేకపోవడం వల్ల మనం అలసిపోయినట్లు అనిపిస్తుంది.

**డీహైడ్రేషన్**

శరీరంలో శక్తి తగ్గిపోయినప్పుడు అలసిపోయినట్లు అనిపిస్తుంది. డీహైడ్రేషన్ ఒక ప్రధాన కారణం. శరీరంలో రక్త ప్రసరణ, ఎలక్ట్రోలైట్ల కదలికకు నీరు చాలా అవసరం. నీరు లేకపోవడం వల్ల అలసట, తలనొప్పి వస్తుంది. అందువల్ల, మనం తగినంత నీరు తాగాలి.

**ఒత్తిడి**

అలసట, చిరాకుకు ఒత్తిడి అతిపెద్ద కారణం. ఒత్తిడి పరోక్షంగా మీ మొత్తం శరీరం పనితీరును దెబ్బతీస్తుంది. దీని వలన శరీరం మాత్రమే కాకుండా మీ మనస్సు కూడా ఆందోళన, నిరాశకు గురవుతుంది.

**మొబైల్ ఫోన్ వాడకం**

ఈ రోజుల్లో, ప్రతి ఒక్కరూ తమ ఆఫీసులో ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్‌లో పని చేస్తారు. మొబైల్ ఫోన్ వాడకం కూడా చాలా సాధారణం. ఈ పరికరాల నుండి వెలువడే నీలి కాంతి మీ మెదడును కూడా విశ్రాంతి లేకుండా చేస్తుంది.

# బాలింతలకు పాలు బాగా పడాలంటే ఇవిగో చిట్కాలు..



అప్పుడే పుట్టిన పిల్లలు నుంచి ఆరు నెలలోపు పిల్లలకు తల్లి పాలు చాలా అవసరం. బాలింతలకు పాలు పుష్కలంగా పడితేనే బిడ్డల పొట్ట నిండేది. కానీ కొంత మంది తల్లులకు పాలు సరిగా పడవు. బిడ్డలకు సరిపడ లేకుంటే.. పోత పాలు పోయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని రకాల ఆహారం రోజూ తీసుకుంటే బాలింతల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. అందుకు చిన్న చిన్న చిట్కాలు పాటించాల్సి ఉంటుంది. తద్వారా పాలు అధికంగా ఉత్పత్తి అయ్యేలా చేసుకోవచ్చు.

మునక్కాయ కూర.. రసం: మునక్కాయ కూరతోపాటు వాటితో రసం చేసుకుని ఆహారంలో తీసుకోవాలి. మనుక్కాయ రసం అంటే.. మునక్కాయలను శుభ్రం చేసి.. వాటిపైన పొట్టు తీసేయాలి. మిగిలిన భాగాలను మిక్సీలో వేసి.. నీళ్లు పోసి రసంగా చేయాలి. అనంతరం వాటిని వడకట్టి అరకప్పు తాగితే చాలా మంచిది. రోజుకోసారి తాగితే పాలు ఉత్పత్తి అయ్యే అవకాశం అధికంగా ఉంటుంది.

సోంపు గింజలు: వీటిలో పాల ఉత్పత్తిని పెంచే గుణాలున్నాయి. సోంపు గింజలను నీళ్లలో మరిగించి.. అనంతరం వడకట్టాలి. ఈ నీటిని తరచూ తాగుతూ ఉంటే పాల ఉత్పత్తి పెరుగుతుంది.

మెంతులు: వీటిలో సైతం పాల ఉత్పత్తిని పెంచే లక్షణాలున్నాయి. ఒక టీ స్పూను మెంతులను నీటిలో మరిగించి వడకట్టి.. అర గ్లాసు నీటిలో తేనే కలుపుకుని తాగాలి. ఇలా రోజుకు రెండు సార్లు తాగితే మంచింది. శరీరంలో పాలను ఉత్పత్తి చేసే గ్రంధులు ఉత్పత్తి అవుతాయి. మెంతుల్లోని ఫైటూ ఈస్ట్రోజెన్ ఉంటుంది. ఇది పాల ఉత్పత్తిని పెంచుతుంది.

దాల్చిన చెక్క: దీనితో టీ తయారు చేసుకుని తాగినా మంచి ఫలితం ఉంటుంది. చిటికెడు దాల్చిన చెక్క పొడిని వేడి నీళ్లు లేదా పాలల్లో కలుపుకుని తాగినా.. మంచిదే.

వెల్లుల్లి: ఈ రెబ్బల్లో పాల ఉత్పత్తిని పెంచే లక్షణాలు అధికంగా ఉంటాయి. కాబట్టి వెల్లుల్లి రెబ్బలను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. వీటిని నేరుగా తినలేని వారు.. కూరల్లో వేసుకుని తీసుకున్నా మంచిదే. పాలు బాగా ఉత్పత్తి అవుతాయి.

బాదం పప్పు: రోజుకు గుప్పెడు బాదం పప్పులను తింటే చాలా మేలు జరుగుతుంది. ఈ పప్పులో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. బాదం పాలు తాగినా మంచిదే.

మటన్: మటన్ కూరలో లాక్టోజెనిక్ లక్షణాలు అధికంగా ఉంటాయి. రోజూ మటన్ కూర తినడం వల్ల బాలింతల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది.

ఆవు లేదా గేదె పాలు: పాలిచ్చే తల్లులు రోజూ ఆవు లేదా గేదె పాలు తాగిన మంచి ఫలితం ఉంటుంది. ఖాళీ పొట్టతో మాత్రం ఉండకూడదు. ఏదో ఒకటి ప్రతి రెండు, మూడు గంటలకోసారి తింటూ ఉండాలి.



# కెప్టెన్‌గా రిషబ్ పంత్

## రెండో టెస్ట్ నుంచి శుభమన్ గిల్ అవుట్

శుభ్‌మన్ గిల్ అధికారికంగా భారత్ vs దక్షిణాఫ్రికా రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడు. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్ట్ రెండో రోజున మెడ నొప్పి కారణంగా మైదానాన్ని వీడాడు. అతని నొప్పి చాలా ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వచ్చింది. అతను రెండో ఇన్నింగ్స్‌లో కూడా బ్యాటింగ్ చేయలేకపోయాడు. గువాహటిలో జట్టుతో చేరిన గిల్ ఆడటంపై ముందే సందేహం ఉంది, కానీ ఇప్పుడు ఒక ప్రకటన విడుదల చేసి దీన్ని ధృవీకరించింది. అతని స్థానంలో రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. తన ప్రకటనలో,"దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్‌లో మెడ నొప్పికి గురైన టీమ్ ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, గువాహటిలో జరిగే రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడు. గిల్ కోల్‌కతా టెస్ట్ రెండో రోజున మెడ నొప్పికి గురయ్యాడు. ఆట ముగిసిన తర్వాత పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతన్ని పరిశీలనలో ఉంచారు. మరుసటి రోజు డిశ్చార్జ్ చేశారు. అతను నవంబర్ 19, 2025న గువాహటికి వెళ్ళాడు. దురదృష్టవశాత్తు, అతను రెండో టెస్ట్‌లో ఆడటానికి పూర్తిగా ఫిట్‌గా లేడు. తన గాయం గురించి మరింత పరీక్షల కోసం ముంబైకి వెళ్తాడు. గిల్ లేకపోవడంతో రిషబ్ పంత్ రెండో టెస్ట్‌లో జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు." టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదికల ప్రకారం.. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ముంబైలో రెండు నుంచి మూడు రోజులు విశ్రాంతి తీసుకుని, ఆ తర్వాత ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ దినషా పర్దివాలా నుంచి మెడ నొప్పికి సంబంధించి ప్రత్యేక సలహా తీసుకోనున్నాడు.కోల్‌కతాలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే గిల్‌కు గాయమైంది.మ్యాచ్ రెండవ రోజున బ్యాటింగ్‌కు వచ్చిన వెంటనే, కొన్ని బంతులు ఎదుర్కొన్న తర్వాత మెడలో తీవ్రమైన అసౌకర్యాన్ని అనుభవించాడు. ఫిజియో వచ్చి పరీక్షించిన తర్వాత, అతను రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది. గాయం తీవ్రత దృష్ట్యా, అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ మ్యాచ్‌లో అతను మళ్లీ ఆడలేదు. జట్టుతో కలిసి గువహాటి వచ్చినా, చివరకు రెండో టెస్ట్‌కు దూరమయ్యాడు.శుభ్‌మన్ గిల్ దూరమవడంతో అతని స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ జట్టు కెప్టెన్సీని చేపట్టనున్నారు. అయితే ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయడంలో గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు మేనేజ్‌మెంట్‌కు కొన్ని ముఖ్యమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో సాయి సుదర్శన్ లేదా నితీష్ కుమార్ రెడ్డిలలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. అదనపు స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. మ్యాచ్‌కు ముందు జరిగిన నెట్ ప్రాక్టీస్‌లో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ మాత్రమే పాల్గొన్నారు.గిల్ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుని టెస్ట్‌లో ఆడాలనుకున్నప్పటికీ, జట్టు యాజమాన్యం అతని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎటువంటి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదు. దక్షిణాఫ్రికాతో భారత జట్టు నవంబర్ 29 నుంచి వన్డే సిరీస్ కూడా ఆడాల్సి ఉంది. అయితే గిల్ ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్నందున, ఆ వన్డే సిరీస్‌లో అతను పాల్గొంటాడా లేదా అనే విషయంపై ఇంకా అధికారికంగా ఎటువంటి స్పష్టత లేదు.

## గౌహతి మైదానం నాకు చాలా ఇష్టం

### నా వన్డే అరంగేట్రం ఇక్కడే జరిగింది : రిషభ్ పంత్

భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై భారత కెప్టెన్ రిషభ్ పంత్ ఒక పెద్ద స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని తాను ఆశిస్తున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రిషభ్ పంత్ మాట్లాడారు. "ఈ మైదానం (గౌహతి) నాకు చాలా ఇష్టం అని ముందుగా చెప్పాలనుకుంటున్నాను. నా వన్డే అరంగేట్రం ఇక్కడే జరిగింది. అంతేకాదు టెస్ట్ టీమ్‌కు కెప్టెన్‌గా నా అరంగేట్రం కూడా ఈ మైదానంలోనే మొదలవుతోంది. అందుకే ఈ స్థలం నాకు, అలాగే గౌహతి మొత్తానికి చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఇక్కడ తొలిసారి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది" అని పంత్ భావోద్వేగంగా చెప్పారు. పిచ్ గురించి మాట్లాడుతూ.. పంత్ సానుకూలత వ్యక్తం చేశారు. "పిచ్ విషయానికి వస్తే ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని నేను అనుకుంటున్నాను. ముఖ్యంగా బ్యాటింగ్‌కు ఇది బాగా అనుకూలించే అవకాశం ఉంది. కొన్ని రోజుల తర్వాత పిచ్ టర్న్ అయ్యే అవకాశం ఉంది. కానీ నా ఉద్దేశంలో ఇది ఒక మంచి టెస్ట్ మ్యాచ్‌గా ఉంటుంది" అని పంత్ నమ్మకంగా చెప్పారు. అంటే మొదటి రోజు నుంచే పిచ్ స్పిన్నర్లకు పట్టు ఇవ్వకుండా.. బ్యాట్స్‌మెన్‌లకు కూడా అవకాశం ఇస్తుందని పంత్ టీమ్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించినందుకు పంత్ ఈ సందర్భంగా బీసీసీఐకి మరోసారి ధన్యవాదాలు తెలిపారు. "కొన్నిసార్లు మనం పెద్ద మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచిస్తే దాని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. అందుకే నేను ఎక్కువగా ఆలోచించదలుచుకోలేదు. మొదటి టెస్ట్ మాకు బాగా ఆడలేదు. అందుకే రెండవ టెస్ట్‌లో గెలవడానికి అవసరమైనదంతా చేస్తాం" అని పంత్ పేర్కొన్నారు. కోల్‌కతా ఓటమిని మర్చిపోయి.. ఈ టెస్ట్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌ను సమం చేయాలని టీమిండియా పట్టుదలగా ఉంది.

# తొలిరోజే అభిమానులకు థ్రిల్

- పూర్తిగా ఆధిపత్యం కనిపించిన బౌలర్లు
- 172 పరుగులకే ఇంగ్లాండ్ ఆలౌట్
- ఇంగ్లాండ్? నడ్డివిరిచిన మిచెల్ స్టార్క్
- 7 వికెట్లతో ఆదరహో అనిపించుకున్న స్టార్క్
- ఇంగ్లాండ్ బౌలర్లు దీటుగా సమాధానం
- ఆసీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 123-9
- బెన్ స్టోక్స్ ధాటికి కుదేలైన ఆసీస్ బ్యాటర్లు
- స్టోక్స్ కేవలం 6 ఓవర్లలోనే 5 వికెట్లు
- రసవత్తరంగా సాగుతున్న యాషెస్ సిరీస్



యాషెస్ సిరీస్ 2025లో పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు అసాధారణ రీతిలో చరిత్ర సృష్టించింది. ఈ రోజు మొత్తం బౌలర్ల ఆధిపత్యమే నడిచింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ 7 వికెట్లతో విజృంభించగా.. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కేవలం 6 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టడంతో టెస్ట్ క్రికెట్‌లో అరుదైన రికార్డు నమోదైంది. మొదటి రోజు ఆటలో ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి.యాషెస్ సిరీస్ చరిత్రలో గత 100 ఏళ్లలో టెస్టు మ్యాచ్ తొలి రోజున 19 వికెట్లు పడటం ఇదే మొదటిసారి. అంతకుముందు 1909లో ఓల్డ్ ట్రాఫర్డ్ మైదానంలో తొలి రోజు 18 వికెట్లు నేలకూలాయి. పెర్త్‌లో ఒక టెస్ట్ మొదటి రోజు అత్యధిక వికెట్లు పడటం కూడా ఇదే తొలిసారి. గతంలో 2024లో భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌లో 17 వికెట్లు పడ్డాయి.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ జట్టు మిచెల్ స్టార్క్ (7 వికెట్లు) విధ్వంసకర బౌలింగ్ వల్ల 172 పరుగులకే ఆలౌట్ అయింది.హ్యారీ బ్రూక్ (52), ఓలీ పోప్ (46) మాత్రమే కొంత పోరాటాన్ని చూపగా.. మిగతా బ్యాటర్లు స్టార్క్ ధాటికి తలవంచారు.ఇంగ్లండ్‌ను స్వల్ప స్కోరుకే పరిమితం చేసిన తర్వాత, బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా పరిస్థితి మరింత దయనీయంగా మారింది. రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా కేవలం 123 పరుగులకే 9 వికెట్లు కోల్పోయి బ్యాక్‌ఫుట్‌లో పడింది.ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన బౌలింగ్‌తో మెరిశాడు. బెన్ స్టోక్స్ కేవలం 6 ఓవర్ల స్పెల్‌లో 23 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 5 కీలక వికెట్లు పడగొట్టాడు.ఆసీస్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్ (17), ట్రావిస్ హెడ్ (21), కామెరూన్ గ్రీన్ (24)తో పాటు మరో ఇద్దరు కీలక బ్యాటర్లను స్టోక్స్ పెవిలియన్ చేర్చాడు. జోఫ్రా ఆర్చర్ కూడా జోస్యం చేసి జేక్ వెదెరాల్డ్‌ను (0) తొలి బంతికే ఔట్ చేయగా, లబుషేన్ (9), ఖవాజా (2) తక్కువ స్కోరుకే ఔటయ్యారు. రోజు ఆట ముగిసే సమయానికి నాథన్ లయన్ (3), బ్రెండన్ డాగెట్ (0) క్రీజులో ఉన్నారు. కెప్టెన్ స్టోక్స్ స్పెల్ కారణంగా ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌లో కూడా ఆధిక్యాన్ని సాధించడంలో విఫలమైంది. ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ అద్భుతంగా ప్రదర్శన చేయడంతో ఇంగ్లండ్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 172 పరుగులకే ఆలౌటైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. దూకుడుగా ఆడే 'బేజ్‌బాల్' వ్యూహాన్ని అమలు చేయాలని భావించిన ఇంగ్లండ్‌కు ఆస్ట్రేలియా పేస్ ఎటాక్ ఆదిలోనే కళ్లెం వేసింది.ఇంగ్లండ్ బ్యాటర్లలో అత్యధికంగా పరుగులు చేసింది ఇద్దరే కావడం గమనార్హం. హ్యారీ బ్రూక్ (52 పరుగులు) తనదైన శైలిలో దూకుడుగా ఆడి అర్ధ సెంచరీ పూర్తి చేసి జట్టుకు కొంత ఉపశమనం అందించాడు. ఓలీ పోప్ (46 పరుగులు) కూడా బ్రూక్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు గట్టి పోరాటం చేశాడు. వీరితో పాటు జెమీ స్మిత్ (33), ఓపెనర్ బెన్ డకెట్ (21) ఫర్వాలేదనిపించినా.. మిగతా బ్యాటర్లంతా ఆసీస్ పేస్ దాడి ముందు చేతులెత్తేశారు. కెప్టెన్ బెన్ స్టోక్స్ సహా కీలక బ్యాటర్లు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరడంతో ఇంగ్లండ్ భారీ స్కోరు సాధించలేకపోయింది. ఇంగ్లండ్ పతనంలో ప్రధాన పాత్ర పోషించింది ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్. తన పదునైన స్వింగ్, వేగంతో ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్‌ను స్టార్క్ కూల్చేశాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 7 వికెట్లు పడగొట్టగా.. బ్రెండన్ డొగ్గెట్ 2 వికెట్లు, క్యామెరాన్ గ్రీన్ ఒక వికెట్ తీశాడు. స్టార్క్ ఏకంగా 7 వికెట్లు తీయడం ఆస్ట్రేలియాకు బలమైన ఆరంభాన్ని ఇచ్చింది. దీంతో ఇంగ్లండ్ జట్టు 172 పరుగులకే తమ ఇన్నింగ్స్‌ను ముగించింది.ఇంగ్లండ్ స్వల్ప స్కోరుకే ఆలౌట్ కావడంతో, ఆస్ట్రేలియా బ్యాటింగ్ ప్రారంభించి, తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యాన్ని సంపాదించేందుకు సిద్ధమవుతోంది. యాషెస్ ఆరంభంలోనే పైచేయి సాధించిన ఆసీస్, ఇంగ్లండ్‌పై ఒత్తిడిని మరింత పెంచింది.



## రెండు లేదా మూడు నెలలు శ్రేయస్ ఆటకు దూరం



టీమిండియా స్టార్ బ్యాటర్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు గాయం కారణంగా మరోసార ఎదురుదెబ్బ తగిలింది. శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా క్రికెట్‌కు చాలా కాలం దూరంగా ఉండబోతున్నాడు. కడుపులో అంతర్గత గాయం నుంచి కోలుకుంటున్న శ్రేయస్ అయ్యర్.. రాబోయే దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లతో జరిగే వన్డే సిరీస్‌లను కోల్పోవడం ఖాయంగా కనిపిస్తోంది. తాజా వైద్య నివేదికల ప్రకారం.. శ్రేయస్ అయ్యర్ పూర్తిస్థాయి పునరాగమనం కోసం కనసం రెండు లేదా మూడు నెలలు పట్టే అవకాశం ఉంది. ఈ సమయంలో శ్రేయస్ అయ్యర్ కచ్చితమైన గ్రేడెడ్ రిహాబిలిటేషన్ ప్రోగ్రామ్‌ను మాత్రమే అనుసరించాలని వైద్యులు సూచించారు. ఆస్ట్రేలియా వన్డే సిరీస్ సమయంలో గాయమైనప్పటి నుంచి శ్రేయస్ అయ్యర్ విశ్రాంతి తీసుకుంటున్నాడు.అక్టోబర్ 25న సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో క్యాచ్ తీసుకునే ప్రయత్నంలో శ్రేయస్ అయ్యర్ అసాధారణంగా కింద పడ్డాడు. ఈ ప్రమాదం వల్ల అతనికి కడుపులో గాయం అయి, అంతర్గత రక్తస్రావం జరిగి, ప్లీహం పైన గాయం ఏర్పడింది. రక్తస్రావాన్ని ఆపడానికి చికిత్స చేసిన తర్వాత పరిస్థితి స్థిరపడే వరకు అతన్ని ఐసీయూలో పర్యవేక్షణలో ఉంచారు.ఇండియాకు తిరిగి వచ్చినప్పటి నుంచి శ్రేయస్ అయ్యర్ నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉన్నారు. ఈ వారం ప్రారంభంలో అతనికి అల్ట్రాసౌండ్ స్కాన్ నిర్వహించగా.. ఆ ఫలితాలను ప్రముఖ స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ దినషా పర్దివాలా పరిశీలించారు. తాజా స్కాన్ ఫలితాలు సానుకూలంగా ఉండటం, అయ్యర్ కోలుకోవడం స్థిరంగా ఉందని సూచించింది.ప్రస్తుత పరీక్షల ఫలితాల ఆధారంగా శ్రేయస అయ్యర్ ప్రాథమిక ఐసోమెట్రిక్ వ్యాయామాలు, సాధారణ దైనందిన కార్యకలాపాలను తిరిగి ప్రారంభించడానికి అనుమతి పొందారు. ప్లీహం గాయం మరింత తీవ్రం కాకుండా ఉండేందుకు కడుపుపై ఒత్తిడి పెంచే ఏ విధమైన శిక్షణనూ కనీసం తదుపరి ఒక నెల పాటు చేయకూడదని సూచించారు. అతని పునరావాస ప్రణాళికలో భాగంగా, రెండు నెలల తర్వాత రెండో అల్ట్రాసౌండ్ స్కాన్ నిర్వహిస్తారు. ఆ తదుపరి స్కాన్ ఫలితాల ఆధారంగా మాత్రమే బీసీసీఐసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ ప్రారంభించడానికి అనుమతిస్తారు.ఈ గడువును బట్టి చూస్తే శ్రేయస్ అయ్యర్ కనీసం మరో రెండు లేదా మూడు నెలల పాటు ఆటకి దూరంగా ఉంటాడని స్పష్టమవుతోంది. దీంతో శ్రేయస్ అయ్యర్ రాబోయే దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లతో జరిగే వన్డే సిరీస్‌లను కోల్పోవడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతానికి 29 ఏళ్ల ఈ ఆటగాడు పూర్తిగా, సురక్షితంగా కోలుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతోంది.

## మీర్‌పూర్‌లో స్టేడియంలో భూకంపం

### స్టేడియంలో వణికిపోయిన ప్రేక్షకులు!

క్రికెట్‌లో అప్పుడప్పుడు వెలుతురు లేకపోవడం లేదా వర్షం కారణంగా మ్యాచ్‌లు నిలిచిపోవడం చూస్తుంటాం. కానీ బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌ను ఆతిథ్య జట్టు ఎప్పుడూ ఊహించని కారణంతో ఆపాల్సి వచ్చింది. మీర్‌పూర్‌లోని షేర్-ఎ-బంగ్లా నేషనల్ స్టేడియంలో శుక్రవారం జరుగుతున్న రెండో టెస్ట్ మూడో రోజు మొదటి సెషన్ సందర్భంగా భూకంపం రావడంతో ఆటను నిలిపివేశారు.కామెంటరీ బాక్సులో ఉన్న కామెంటేటర్లు కూడా భూకంపం వచ్చినట్లు ధ్రువీకరించారు. స్టేడియంలో ప్రకంపనలు రావడంతో ఐర్లాండ్ ఆటగాళ్లు వెంటనే తమ డ్రెస్సింగ్ రూమ్ నుంచి బయటకు వచ్చి బౌండరీ లైన్ వద్ద గుమిగూడారు. స్టాండ్స్‌లో కూర్చున్న ప్రేక్షకులు కూడా కొద్దిగా ఆందోళనకు గురయ్యారు. అయితే కొన్ని నిమిషాల తర్వాత ప్రకంపనలు ఆగిపోవడంతో మ్యాచ్ తిరిగి ప్రారంభమైంది.ఆట నిలిచిపోయే సమయానికి ఐర్లాండ్ జట్టు 98 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో ఉంది. ఆ దశలో స్టీఫెన్ డోహెనీ, లోర్కాన్ టకర్ నిలకడగా ఆడి జట్టు స్కోరును 113 పరుగులకు చేర్చారు. వీరిద్దరూ కలిసి 81 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇది ఐర్లాండ్ జట్టును పతనం అంచు నుంచి కాపాడింది. ఆ తర్వాతే భూకంపం ధాకాను తాకింది.రెండో రోజు ఆటలో బంగ్లాదేశ్ బ్యాటర్లు ముష్ఫికర్ రహీమ్, లిట్టన్ దాస్ సెంచరీలు సాధించడంతో బంగ్లాదేశ్ జట్టు పటిష్టమైన స్థితికి చేరుకుంది. 5 వికెట్లకు 340 పరుగులతో రెండో రోజు ఆటను ముగించిన బంగ్లాదేశ్, మూడో రోజు 476 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ముష్ఫికర్ రహీమ్ తన 13వ టెస్ట్ సెంచరీని పూర్తి చేశాడు. అంతేకాకుండా తన 100వ టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన ప్రపంచంలో పదకొండో క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. అతను 106 పరుగుల వద్ద ఔటయ్యాడు. లిట్టన్ దాస్ కూడా దూకుడుగా ఆడి, ఒక సిక్సర్, ఒక ఫోర్‌తో తన సెంచరీని పూర్తి చేశాడు.



## ఆఖరికి వైడ్ బాల్‌తో గెలిచి ఫైనల్‌కు వెళ్లిన బంగ్లాదేశ్

రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా A కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. 195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు.చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది. మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ A జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ A జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది.

# నాస్తిక వాదనలు అర్థం లేనివి

## రాజమౌళికి అండగా నిలబడ్డ ఆర్జీవి





దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల తాను దేవుడిపై పెద్దగా నమ్మకం లేదని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ సినిమా ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ కామెంట్స్‌పై పలు హిందూ సంఘాలు, బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వివాదంపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజమౌళికి మద్దతుగా నిలడడమే కాకుండా విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చాడు. రాజమౌళిపై విషం కక్కుతున్న సోకాల్డ్ ధర్మ రక్షకులు తెలుసుకోవాల్సింది ఏంటంటే? భారతదేశంలో నాస్తికుడిగా ఉఒడటం నేరం కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 దేవుడిని విశ్వసించకపోవడాన్ని కూడా రక్షిస్తుంది. అందుకే, మీరు దేవుడిని నమ్ముతున్నామని చెప్పే హక్కు మీకు ఎంత ఉందో, రాజమౌళికి కూడా తనకు దేవుడిపై నమ్మకం లేదని చెప్పే హక్కు అంతే ఉంది. అయితే రాజమౌళి దేవుడిని నమ్మకపోతే తన సినిమాల్లో దేవుడిని ఎందుకు చూపిస్తున్నాడు? అనేది మూర్ఖపు వాదన. ఆ లెక్కన, గ్యాంగ్‌స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్‌స్టర్‌గా మారాలా? హారర్ సినిమా కోసం దెయ్యంగా మారాలా? అని ఆర్జీవీ విమర్శకులను ప్రశ్నించారు. నిజం చెప్పాలంటే? రాజమౌళి దేవుడిని నమ్మకపోయినా చాలా మంది దేవుడిని నమ్మేవారు కూడా తమ జీవితాల్లో చూడనంత విజయం, సంపద నాస్తికుడైన రాజమౌళికి ఇచ్చాడు. దీనిని బట్టి చూస్తే దేవుడు నాస్తికులనే ఎక్కువగా ప్రేమిస్తున్నాడేమో, లేదా దేవుడు అసలు జనాలను పట్టించుకోడేమో? లేదంటే ఎవరు నమ్ముతున్నారని లెక్కలు రాసుకునే నోట్‌ప్యాడ్ పట్టుకొని దేవుడు కూర్చోలేదేమో? అని ఆర్జీవీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాజమౌళితో దేవుడికే సమస్య లేనప్పుడు, ఈ స్వయం ప్రకటిత ధర్మ రక్షకులైనవారు ఎందుకు బీపీ, అల్సర్ తెచ్చుకుంటున్నారు? నిజమైన సమస్య ఆయన నాస్తికత్వం కాదు. దేవుడిని నమ్మకుండానే ఆయన విజయం సాధించడమే అసలు సమస్య. ఎందుకంటే దేవుడిని పిచ్చిగా ప్రార్థించినా విజయం సాధించలేని వారిని ఇది భయపెడుతోంది అని ఆర్జీవీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విశ్వాసులు దేవుడిని రక్షించడం మానేయాలి. అది దేవుడిని అవమానించినట్లే. రాజమౌళి నాస్తికుడైనంత మాత్రాన దేవుడి శక్తి తగ్గదు. నమ్మకం ఆగిపోయిన వెంటనే విశ్వాసం కూలిపోతుందని భావించే వారి ఇన్ సెక్యూరిటీ మాత్రమే పెరుగుతుంది అని ఆర్జీవీ అన్నారు. చివరిగా.. దేవుడు బాగానే ఉన్నాడు. రాజమౌళి బాగానే ఉన్నాడు. వీరిద్దరినీ అర్థం చేసుకోలేని వారు మాత్రమే బాధపడుతున్నారు. రాజమౌళి తదుపరి చిత్రం 'వారణాసి' ద్వారా దేవుడు ఆయన బ్యాంకు బ్యాలెన్స్‌ను మరింత పెంచుతాడు. దేవుడి నమ్మకం పేరుతో అసూయ పడుతున్న వాళ్లు ఏడుస్తూ కూర్చోవడమే. జై హనుమాన్ అంటూ ఆర్జీవీ తన వ్యాఖ్యలను ముగించారు.



## అనుష్కలా అన్ని పాత్రలు చేయగలగాలి

### అరుంధతి పాత్ర చాలా ఇష్టం అన్న భాగ్యశ్రీ

అరుంధతీ'లో అనుష్క చేసిన తరహా పాత్రలంటే ఇష్టం అని నటి భాగ్యశ్రీ భోర్సే అన్నారు. రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలుకా' చిత్రంలో ఆమె కథానాయికగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోమహేష్ బాబు.పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకర్లతో మాట్లాడారు. నాకోసం ఎలాంటి కథలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి క్యారెక్టర్‌కి వందశాతం న్యాయం చేసేలా పని చేస్తా. వెర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకోవాలని కోరిక. ' అలాంటి పాత్రలు నాకూ వస్తాయని ఆశిస్తున్నా' అని భాగ్యశ్రీ భోర్సే అన్నారు. సినిమాలో మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివీల్ చేయకూడదు. కథకు ఈ పాత్ర చాలా ఇంపార్టెంట్.. అదేంటి అనేది తెరపైనే చూడాలి. నా పాత్రను ఆడియన్స్ తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. లవ్ స్టోరీ, డైలాగ్స్ చాలా **బ్యూటిఫుల్‌గా ఉంటాయి. రామ్‌తో పనిచేయడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. అతని ఎనర్జీకి మ్యాచ్ చేశానని అనుకుంటున్నాను. సినిమా ఓ ఇంపార్టెంట్ సీన్‌ను దర్శకుడు వివరించారు. ఆ సన్నివేశాన్ని నేను ఎలా అనుకుంటున్నానో చేసి చూపిస్తానని దర్శకుడిని రిక్వెస్ట్ చేశా. నేను చేసింది అందరికీ నచ్చింది. అంత క్రియేటివ్ స్పేస్ ఇవ్వడం ఆనందం కలిగించింది. నిర్మాత సంస్థ కూడా అంతే స్పేస్ ఇచ్చింది. కాంప్రమైజ్ కాకుండా సినిమా తీశారు. మహేశ్ ఈ కథ చెప్పిన తర్వాత అభిమానం అన్నదానికి ఆన్సర్ దొరికింది. రెండు సినిమాలకే మంచి పేరు, ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది అంటుంటే చాలా ఆనందంగా ఉంది. ఆర్టిస్ట్‌కు మాత్రమే ఆ అదృష్టం ఉంటుంది. అందరూ తమ అమ్మాయిగా అభిమానాన్ని చూపించారు. ఆ అభిమానం మరింత పొందాలని కోరుకుంటున్నట్లు భాగ్యశ్రీ వెల్లడించింది.**

## ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

### 23న రాజసాబ్ నుంచి పాట విడుదల



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్ విడుదలైంది. హారర్ చిత్రాల దర్శకుడు మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' నుంచి మొట్టమొదటి పాట విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ ను నవంబర్ 23న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, జరీనా వాహాబ్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా బోమన్ ఇరానీ, సంజయ్ దత్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

## కొత్త తరానికి కొత్త కథ..ప్రేమంటే..



ప్రమోషన్ మొదలైన నాటినుంచి 'ప్రేమంటే' సినిమాపై ఆడియన్స్‌లో ఓ పాజిటీవ్ వైబ్ క్రియేటైంది. దానికి తోడు లియోన్ జేమ్స్ పాటలు కూడా జనబాహుళ్యంగా బాగా వినిపిస్తున్నాయి. ఖర్చును వెనుకాడని నిర్మాతలు పుస్కూర్ రామ్మోహన్‌రావు, జాన్వీ నారంగ్ ఈ చిత్రానికి నిర్మించడం.. యువతరానికి ఆకట్టుకునే ప్రియదర్శి, ఆనంది ఇందులో జంటగా నటించడం సినిమాపై ఆడియన్స్‌లో ఆసక్తి పెరగడానికి కారణాలని చెప్పొచ్చు. ఎట్టకేలకు శుక్రవారం 'ప్రేమంటే' విడుదలైంది. అభిప్రాయాలు కలవక పెళ్లికి దూరంగా ఉఒటున్న అమ్మాయి రమ్య(ఆనంది). సమస్యల కారణంగా పెళ్లి వద్దనుకుంటున్న అబ్బాయి మదన్మోహన్ అలియాస్ మది(ప్రియదర్శి). వీరిద్దరూ అనుకోకుండా ఓ పెళ్లిలో కలుస్తారు. వారి కలయిక ప్రేమగా, ఆ తర్వాత పెళ్లిగా పరిథమిల్లుతుంది. తొలి నెల వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగిపోతుంది. కానీ తర్వాత నుంచి కష్టాలు మొదలవుతాయి. బాధ్యతలు రమ్యను ఆఫీస్‌కు నడిపిస్తాయి. సమస్యలు మదిని వ్యాపారం వైపుకు తరలిస్తాయి. అసలు సమస్య ఇక్కడే వచ్చిపడుతుంది. సీసీ కెమెరాలు, లాక్స్ సంబంధించిన బిజినెస్ మదిది. దీనికి సంబంధించిన వర్కంతా నైటే ఎక్కువ ఉంటుంది. దాంతో రమ్య ఆఫీస్ నుంచి ఇంటికి రావడం.. అదే టైమ్‌కి మది తన ఆఫీస్ వెళ్లిపోవడం.. ఈ కారణంగా వారి వైవాహిక జీవితం అసంతృప్తిగా తయారవుతుంది. ఇదిలావుంటే.. ఇంట్లో ఉన్న కొద్ది సమయంలో మది కదలికలు రమ్యకు అనుమానం కలిగిస్తాయి. తాను ఎవరితోనే రిలేషన్‌లో ఉన్నాడనే సందేహం రమ్యకు మొదలవుతుంది. అందుకు తగ్గట్టు సాక్ష్యాలు కూడా కనిపిస్తుంటాయి. దాంతో మదిని నిలదీస్తుంది రమ్య. ఇద్దరి మధ్య జరిగే గొడవలో అనుకోకుండా తన బిజినెస్‌కి సంబంధించిన రహస్యాన్ని బయటపెడతాడు మది. దాంతో రమ్య షాక్. అసలు మది చేస్తున్న బిజినెస్ ఏంటి? రమ్య ఎందుకు షాకయ్యింది? ఆ తర్వాత వీరిద్దరి వైవాహిక జీవితం ఎలాంటి మలుపు తీసుకుంది? అసలు చివరికి ఏం జరిగింది? అనేది అసలు కథ. ఈ సినిమా ఓ విధంగా హీరోయిన్ కథ. ఈ కథకు ప్రధానమైన సోల్ హీరోయిన్ పాత్రే. చెడ్డవాడైన భర్తతో కలిసి చెడ్డపనులు చేసే భార్యల కథలు విన్నాం. సకలగుణసంపన్నుడైన భర్త అడుగుజాడల్లో నడుస్తూ.. సుగుణవతిగా ఇంటిని చక్కబెట్టే భార్యల కథల్ని కూడా చూశాం. ఇందులో హీరోయిన్ కూడా ఓ విధంగా అలాంటి భార్యే. కాకపోతే ఇదోరకం. సాధారణంగా సమస్యల కారణంగా భర్త దొంగగా మారితే.. ఏ భార్యలైనా అతన్ని మార్చుకోడానికి ప్రయత్నిస్తారు. కానీ భార్య అలా కాదు. భర్త దొంగని తెలిసి.. భర్త సమస్యలను అర్థం చేసుకొని.. భర్తకు సాయంగా తాను కూడా దొంగలా మారుతుంది. ఓ విధంగా ఈ పాయింట్ నిజంగా కొత్తదే అనాలి. ఇందులో హీరోయిన్ వీక్నెస్ భర్తను అమితంగా ప్రేమించడమే. భర్త బలహీనతను కూడా ఇష్టపడటమే. నిజానికి అతడు చెడ్డవాడేం కాదు. తాను దొంగతనాలు కూడా యతికల్‌గా చేస్తాడు. అందుకే.. తాను కూడా భర్తతో కలిసి దొంగగా మారుతుంది. ఈ పాత్రలో ఆనంది నిజంగా అదరగొట్టిందనే చెప్పాలి. ఇందులో ఆనంది పోషించిన రమ్య పాత్ర జనాలకు పడితే.. సినిమా హిట్. పట్టకపోతే సినిమా ఫట్. ఈ విషయం దర్శకుడు నవనీత్ శ్రీరామ్ కొంతమేర సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు. ఓ వైపు గమ్మత్తైన ఈ కథను వినోదంగా ప్రజెంట్ చేస్తూనే.. మరోవైపు ఆ జంట మధ్య ఉండే పరస్పర ప్రేమానురాగాలను తెరపై చక్కగా ప్రజెంట్ చేశాడు దరశకుడు నవనీత్ శ్రీరామ్. ఆనంది, ప్రియదర్శి మధ్య వచ్చే సన్నివేశాలన్నీ సినిమా బావున్నాయి. సుమ, వెన్నెల కిశోర్ తమ పాత్రలను ఎప్పటిలాగే రక్తికట్టించారు. మిగతా నటీనటలంతా పరిధిమేర ఆకట్టుకున్నారు.సాంకేతికంగాదర్శకుడు రాసుకున్న కథ కొత్త ఉంది. కథనం కూడా ఆకట్టుకునేలా ఉంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463